16. సమర్ధత అనే స్మృతి యొక్క తిలకం పెట్టుకునే రోజు.
17. పిల్లలు ముందు, వెనుక తండ్రి అనే ఈ సంకల్పం సాకారం అయ్యే రోజు.
18. ఈరోజు బ్రహ్మాబాబా విశేషంగా డబల్‌విదేశీ పిల్లలను, బాబా యొక్క సంకల్పం మరియు ఆహ్వానానికి సాకారరూపం ఇచ్చే స్నేహి పిల్లలను చూసి హర్షిస్తున్నారు. స్నేహం ద్వారా బాబా దగ్గరికి ఎలా చేరుకున్నారు! బ్రహ్మాబాబా యొక్క ఆహ్వానానికి ప్రత్యక్షఫల స్వరూపంగా, ఇలా సర్వశక్తుల రసంతో నిండిన శ్రేష్టఫలాలను చూసి బాబా పిల్లలకు విశేషంగా అభినందనలు మరియు వరదానం ఇస్తున్నారు.సదా సహజవిధి ద్వారా వృద్ధిని పొందుతూ ఉండండి. ఎలా అయితే పిల్లలు ప్రతి అడుగులో బాబా యొక్క అద్భుతం అనే పాట పాడుతున్నారో అదేవిధంగా బాప్‌దాదా కూడా పిల్లల అద్భుతం అని అంటున్నారు. దూరదేశీ, దూరధర్మం వారైనా కానీ ఎంత సమీపంగా వచ్చారు! ఆబూలో సమీపంగా ఉండేవారు దూరం అయిపోయారు. సాగరం ఒడ్డున ఉండేవారు దాహంతో ఉండిపోయారు కానీ డబల్‌విదేశీ పిల్లలు ఇతరుల దాహాన్ని తీర్చే జ్ఞానగంగలుగా అయిపోయారు. పిల్లల అద్భుతం కదా! అందువలనే ఇటువంటి అదృష్టవంతమైన పిల్లలను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తారు. మీరందరూ కూడా డబల్ సంతోషంగా ఉన్నారు కదా! మంచిది. ఈవిధంగా సమానంగా అవ్వాలనే శ్రేష్టసంకల్పధారులకు, సర్వశక్తుల యొక్క అర్పణ ద్వారా ఆత్మికశక్తిలో ఉండేవారికి, సదా మనోభిరాముని యొక్క మనోహరపిల్లలుగా అయ్యి రకరకాలైన పాటలను వినిపించేవారికి, సదా స్థంభం సమానంగా అచంచలంగా మరియు అఢోల్‌గా ఉండే వారికి, సదా సహజవిధి ద్వారా వృద్ధిని పొందేవారికి, సదా మధురకలయికను జరుపుకునే దేశ, విదేశాల యొక్క అన్ని రకాలైన పిల్లలకు పుష్పాల వర్షంతో బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## మహాదానిగా అవ్వండి - వరదానిగా అవ్వండి ...... 20-1-84

ఇచ్ఛామాత్రం అవిద్యాగా తయారుచేసే సర్వసమర్ధ బాప్‌దాదా మాట్లాడుతున్నారు.

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరి యొక్క పవిత్రత యొక్క వ్యక్తిత్వం, ఆత్మిక స్వరూపం యొక్క రీవి, సర్వ ప్రాప్తి స్వరూపం యొక్క రాయల్టీని చూస్తున్నారు. పిల్లలందరూ పవిత్రత యొక్క వ్యక్తిత్వంలో మెరుస్తున్న ప్రకాశ కిరీటధారులను చూస్తున్నారు. ఒకవైపు సర్వప్రాప్తి స్వరూప పిల్లల సంగఠన చూస్తున్నారు. రెండవ వైపు విశ్వంలోని అప్రాప్తి ఆత్మలు సదా అల్పకాలిక ప్రాప్తి పొందుతున్నా కానీ ప్రాప్తి స్వరూపులుకాదు. సంతుష్టత లేదు. సదా ఏదో ఒకటి పొందాలి అనే కోరిక ఉంటుంది. సదా ఇది కావాలి, అది కావాలి అనే దానిలో ఉంటారు. దాని వెనుక పరుగెడుతూ ఉంటారు. దప్పిక గలవారిగా అయ్యి తనువు ద్వారా, మనస్సు ద్వారా, ధనం ద్వారా, జనం ద్వారా, ఏదో ఒకటి పొందాలి అనే కోరికతో భ్రమిస్తున్నారు. విశేషంగా మూడు విషయాలపై కోరిక ఉంచుకుని అనేక రకాలుగా ప్రయత్నం చేస్తున్నారు. 1. శక్తి కావాలి – తనువు యొక్క, ధనం యొక్క, పదవి యొక్క, బుద్ధి యొక్క శక్తి కావాలి అని. 2. భక్తి కావాలి – రెండు సెకనులు సత్యమైన హృదయంతో భక్తి చేయాలి అని భక్తి యొక్క కోరిక కూడా భక్తాత్మలు ఉంచుకుంటారు.


Created by Universal Document Converter

3. అనేకాత్మలు ద్వాపరయుగం నుండి దు:ఖి మరియు ఈ ప్రపంచాన్ని చూసి చూసి దు:ఖం మరియు అశాంతి కారణంగా అల్పకాలిక ప్రాప్తులను ఎండమావులుగా భావించి దు:ఖం యొక్క ప్రపంచం నుండి, ఈ వికారీ దు:ఖాల బంధనాల నుండి ముక్తి కావాలనుకుంటున్నారు. భక్తులు భక్తిని, వేరే కొంతమంది శక్తిని, కొంతమంది ముక్తిని కావాలనుకుంటున్నారు. ఇటువంటి అసంతుష్ట ఆత్మలకు సుఖం మరియు శాంతి, పవిత్రత, జ్ఞానం యొక్క సహాయం ఇచ్చేవారు లేదా ప్రాప్తి చేయించే సంతుష్ట మణులు ఎవరు? మీరేనా? దయాహృదయుడైన బాబా యొక్క పిల్లలు. బాబాకి దయ వస్తుంది. దాత యొక్క పిల్లలు అయ్యుండీ అల్పకాలిక ప్రాప్తి కోసం కావాలి, కావాలి అనే నినాదం పెట్టుకుంటున్నారు. ఇలా మాష్టర్ దాత, ప్రాప్తి స్వరూపులైన మీకు విశ్వంలోని ఆత్మల పట్ల దయ వస్తుందా? లేక మా సోదరులు అల్పకాలిక కోరికలలో ఎంతగా భ్రమిస్తున్నారు అని ఉల్లాసం వస్తుందా? దాత యొక్క పిల్లలైన మీరు మీ సోదరులపై దయ మరియు జాలి యొక్క దృష్టి వేయండి. మహాదానిగా అవ్వండి. వరదానిగా అవ్వండి. మెరిసే సంతుష్టమణులుగా అయ్యి సర్వులకి సంతుష్టత ఇవ్వండి. ఈ రోజులలో సంతోషీమాతను ఎక్కువగా పిలుస్తున్నారు. ఎందుకంటే సంతుష్టత లేదా సంతోషం సర్వప్రాప్తులకీ ఆధారస్వరూపం. ఎక్కడ సంతుష్టత ఉంటుందో అక్కడ అప్రాప్తి ఉండదు. సంతుష్టత ద్వారా స్థూలధనంలో కూడా నిండుగా అనుభవం చేసుకుంటారు. సంతుష్టత గలవారి ధనం రెండు రూపాయలయినా కానీ రెండు లక్షలతో సమానం. కోటీశ్వరులు అయినా కానీ సంతుష్టత లేకపోతే ఆ కోట్లు కూడా కోట్లు కావు. కోరికలతో బికారీలు. కోరిక అంటే అలజడి ఎప్పుడూ మంచిగా తయారుచేయదు. ఎందుకంటే ఒక వినాశీ కోరిక పూర్తి అయిన వెంటనే అది అనేక కోరికలను జన్మనిస్తుంది అందువలన కోరికల చక్రంలో సాలెగూడు సమానంగా చిక్కుకుపోతున్నారు. పరిశీలించుకోవాలనుకున్నా వదలటం లేదు. అందువలన ఇటువంటి జాలంలో చిక్కుకుని పోయిన మీ సోదరులను ఇచ్ఛామాత్రం అవిద్యాగా తయారు చేయండి. అలజడి అంటే మన స్వమానంలో లేకపోవటం. మనందరం ఈశ్వరీయ సంతానం. దాత యొక్క సంతానం. కనుక సర్వప్రాప్తులు మన జన్మ సిద్ధాధికారం. ఈ స్వమానంలో లేని కారణంగా అలజడి అయిపోతున్నారు. అటువంటి ఆత్మలకి తమ శ్రేష్ఠ స్వమానం చెప్పండి. అర్థమయ్యిందా ఏమి చేయాలో? డబల్ విదేశీయులు తమ తమ స్థానాలకు వెళ్తున్నారు కదా? వెళ్ళి ఏమి చేస్తారు? మహాదాని, వరదానిగా అయ్యి సర్వాత్మలకు సుఖ,శాంతి యొక్క ప్రాప్తుల ద్వారా జోలెను నింపాలి. ఈ సంకల్పంతోనే వెళ్తున్నారు కదా? బాప్‌దాదా పిల్లల యొక్క ధైర్యం మరియు స్నేహాన్ని చూసి పిల్లలకు స్నేహానికి బదులుగా కోటిరెట్ల స్నేహాన్ని ఇస్తున్నారు. దూరదేశంలోని వారు గ్రహించి ప్రాప్తితో సమీపంగా అయిపోయారు. కానీ అనేక దేశాలవారు గ్రహింపు మరియు ప్రాప్తితో దూరంగా ఉండిపోయారు. అందువలన సదా డబల్ విదేశీయులు ప్రాప్తి స్వరూపం యొక్క దృఢత మరియు సంతుష్టత యొక్క ఉల్లాసంలో ముందుకు వెళ్ళండి. భాగ్యవిదాత సర్వప్రాప్తుల దాత సదా మీ తోడుగా ఉంటారు. మంచిది.

ఈ విధంగా దయాహృదయుడైన బాబా యొక్క దయాహృదయులైన పిల్లలకి, సర్వులనీ సంతుష్టత యొక్క ఖజానాతో సంపన్నంగా చేసే సంతుష్ట మణులకి, సదా ప్రాప్తి స్వరూపులుగా అయ్యి సర్వులకీ ప్రాప్తులను ఇవ్వాలి అనే శుభ భావనలో శుభచింతకులుగా అయ్యేవారికి, సర్వవినాశీ కోరికల నుండి ఇచ్ఛామాత్రం అవిద్యాగా తయారుచేసేవారికి సర్వ సమర్థ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter